ఎండుటాకులు ఎగిరిన

# వేకువజాము...

(కవితల - గేయాల సంపుటి)



గగనంతో జగడానికి సిద్ధమైన నేల...

శిఖరమైన వేళ

మిడిసిపడకు గగనమా

మెరుపుందని నీలో...

దానికి ఆధారం నేలలో...



లమ్మత శ్రీనివాసరావు

# నేను

అంతరిక్షానికి అందని తారను నేను
ప్రకాశమెంతున్నాగాని
యుగకాలపు గ్రహణానికి సాక్ష్యం నేను
ఒంటరినై పయణిస్తూ ఊట నీటికై
ఎండమావిని సమీపిస్తున్న బాటసారిని నేను

గమ్యమెరుగక గతితప్పిన
శతమార్గాన్వేషకున్ని నేను
సహస్ర కళలకు బలిపశువును నేను
బందువులెరుగని బాలకార్మికున్ని నేను

గురువెరుగని నిత్య విద్యార్థిని నేను
అనుక్షణం ఒక విజయానికై
పరితపిస్తున్న ఓటమి నేను
ఎడారిలో ఒయాసిస్సుకై యత్నించే
యాత్రికున్ని నేను

గ్రహాంతర వాసుల స్నేహాన్ని
కాంక్షించే వ్యోమగామిని నేను
జ్ఞానోదయపు అంచులదాకా చేరి
అర్థమవ్వక వెనుదిరిగిన అంత:ర్ముఖున్ని నేను
అన్యాయాన్ని ఎదిరించాలనుకునే
ప్రశ్నార్థకమైన విప్లవం నేను

# రైతు

ఏదేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం
నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం
నరజాతి చరిత్ర సమస్తం పరస్పరాహరణోద్యోగం
నరజాతి చరిత్ర సమస్తం రణరక్త ప్రవాహసిక్తం
బీభత్సరస ప్రధానం పిశాచగణ సమవాకారం
నరజాతి చరిత్ర సమస్తం దుర్భరులను కాల్చుకు తినడం
నరహంతులు ధరాధిపతులై చరిత్రమున ప్రశిద్ధికెక్కిరి
బలవంతులు దుర్బలజాతిని బానిసలను గావించారు
రణరంగం కానిచోటు భూస్థలమంతా వెతికిన దొరకదు
గతమంత తడిచె రక్తమున కాకుంటె కన్నీళ్ళతో
చల్లారిన సంసారాలు మరణించిన జనసందోహం
అసహాయుల ఆహాకారం చరిత్రమున మూలుగుతున్నవి....

*మహా ప్రస్థానం ద్వారా శ్రీశ్రీ వారు ఆనాటి ఆటవికం అరాచకం*
*క్రూరత్వం రాక్షసత్వంపై ప్రశ్నించిన వైనమిది...*



పుత్తడి బొమ్మ పూర్ణమ్మ; కన్యక; ముత్యాల సరాలు;
కన్యాశుల్కం; డామను-పితియసు వంటి
స్త్రీవాద రచనలు చేసిన గురజాడ వారు

మంచియన్నది మాలయైతే నే మాలనౌతానని చెప్పి
యణగారిన వర్గంవైపు మక్కువ చూపిన మహనీయుడు
ధన్యజీవి ఆయన.....

# తొలకరి చినుకు

సూర్య ప్రతాపాన్ని చల్లారుస్తూ
మిత్రునిలా వచ్చేదీ చినుకు
పొడిబారిన భూతలానికి
గిలిగింతలు పెట్టేదీ చినుకు

బీడుబారిన చేలమడులకు
ప్రాణం పోసును ఈచినుకు
రైతన్నల ఇళ్లల్లో
పండుగ తెచ్చును ఈచినుకు

వడదెబ్బకు వైద్యం ఈచినుకు
వాగు వంకులకు వయ్యారలొసగును ఈచినుకు
గ్రీష్మానికి ముగింపు ఈచినుకు
వర్షరుతువుకి ఆరంభం ఈచినుకు



అదే అదే తొలకరి
భానుడి తాపం ఇకసరి
వ్యవసాయంపై రైతు గురి
దానికదే సాటి మరి

జడివానకైనా పెనుతుఫానుకైనా ఆరంభం నీవే
సస్య శ్యామలానికి వారధి నీవే
మట్టిని చీల్చుకు వచ్చే మొలకకు ఆధారం నీవే
మొలకలు మొక్కలయ్యేందుకు దోహదం నీవే

# గురువు

గురు:బ్రహ్మ గురు:విష్ణు గురుదేవో
గురు సాక్షాత్ పర బ్రహ్మ
తస్మై శ్రీ గురవేయనమ:

గురువంటే సాక్షాత్తున నడిచొచ్చే దైవము
గురువంటే పంచభూతాల సమ్మేళనము
(అందుకే అంటాడు కబీరు నాకు నా గురువు, దైవం ఒకేసారి కనబడితే నేను
నా గురువుకే ముందుగా నమస్కరిస్తానని)

గురువంటే అఖండ విజ్ఞాన సమాహారము
గురువంటే వేన వేల పుస్తకాల సారము
(ఆయన ఓ నడిచే గ్రంథాలయం అని ప్రతి విద్యార్థి నమ్మిననాడే
అమితంగా నేర్చుకోగలడు)

గురువంటే చీకటిలో దివ్యకాంతి కిరణము
గురువంటే వసంతాన కోకిళ్ల గానము
(ఆయన/ఆమె గాత్రం మధురం, ఆయన/ఆమె మాట అమ్రుతం)

గురువంటే అనుక్షణం నీశ్రేయంకోరే ఓ స్నేహం
గురువంటే అమ్మ నాన్న అక్క అన్న సారము
(గురువు నీప్రక్కనుంటే సమస్త బంధువర్గం మిత్రబృందం నీతో ఉన్నట్లే)

# ☼ఎండుటాకులు ఎగిరిన వేకువజాము☼

తూరుపు సింధూరపు
ఆకాశపు రంగులు
మీరెరిగిన ఆ వేకువజాములు
నులివెచ్చని కిరణాలకు చిరునామాలు
ఆ శీతాకాలపు వేకువజాములు
సుతిమెత్తని చల్లదనపు పరవశాలు
ఆ వేసవికాలపు వేకువజాములు
ముంగిట కళ్లేపుల ముగ్గుల వేకువజాములు
జగమెరిగిన వేకువజాములు

అర్ధాకలి సాయంత్రపు అనంతాన
నిదురపట్టని రేయిని గడిపి
తొలిజాముకు ముందే లేచి
గుండెదరికి ముదుకులు చేరగ
చిట్టి చేతులాముడుకులను చుట్టేయగ



పిట్టగోడపై కూర్చొని
ఒంటరిగా ఆలోచిస్తూ
శూన్యంలో మాన్యం చూస్తూ
భవిష్యత్తును భలేగ ఊహించేస్తూ
రహదారిపై పోతున్న వాహనాలను
గమ్మత్తుగ చూస్తూ....

# ☆ స్ఫూర్తి ప్రదాత-స్టీఫెన్ హాకింగ్ ☆

అవిటితనపు పీచమణిచిన
అఖండపురుషుడు
దురదృష్ట దృగ్విషయం
దుమ్ము దులిపిన దురంధరుడు
నేనెందుకిలా? నాకెందుకిలా?
నిట్టూర్పుల నిస్తేజానికి నిఠాలేక్షనుడు
ధీరత్వపు దివ్యాంగుల దినకరుడు
ఇంతింతై వటుడింతై అంగాంగం దహిస్తున్న
దావానల వ్యాధికి వ్యాఘ్రేసరుడు

నీ గురించిన తలపులు నూతనోత్తేజం
నీ రచనలు జిజ్ఞాసను కవ్వించిన కృతకృత్యం
నీ తలపులు నీ ఊహలు పాదరసం
నీ శోధన నీ వాదన ఒక కృష్ణబిలం
గురుత్వాన్ని గురిపెట్టిన విస్ఫోటనం
సాటి నరులెవ్వరు దరిచేరని హాకింగిజమ్
స్టీఫెన్ హాకింగిజమ్

ఆత్మానాత్మలనే నమ్మినవాడు
మీయాత్మ ఒక బ్రహ్మాండం
పునరపి జననం పునరపి మరణం
నమ్మినవాడు మరుజన్మలో
మారుతియంత ఆరోగ్యముతో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Endutakulu+Egirina+Vekuvajamu**

* * *